## సాయి మెరిట్ హై స్కూల్‌లో ఘనంగా ఎఫ్ఎల్ఎస్–2026 సర్వే



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** విద్యార్థుల ప్రాథమిక చదువు, లెక్కల నైపుణ్యాలను అంచనా వేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఎఫ్ఎల్ఎస్–2026 సర్వే ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలోని సాయి మెరిట్ హై స్కూల్‌లో సోమవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ సర్వేలో భాగంగా మూడవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ రెడ్డి, మండల విద్యాధికారి రమణయ్య, పాఠశాల ప్రతినిధి కందుల శంకరయ్య పర్యవేక్షణలో పరీక్షలు సక్రమంగా జరిగాయి.నిబంధనల ప్రకారం 12 మంది విద్యార్థులను యాదృచ్ఛికంగా ఎంపిక చేసి పరీక్షలు నిర్వహించారు. ఒక్కో విద్యార్థిని సుమారు 45 నిమిషాల పాటు పరీక్షించి, వారి చదువు, వ్రాత, లెక్కల సామర్థ్యాలను పరిశీలించారు.సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక గది ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరిశీలకులుపాల్గొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంపైతల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అపరమేధావి దివ్యమూర్తికి ఘనంగా సన్మానం



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి నేలకొండపల్లిలో సోమవారం నాడు మహేష్ ఫ్యాన్స్ ఘనంగా సన్మానించారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి యొక్క ప్రతిభను చూసి ఈ సన్మానం చేస్తున్నట్లు మహేష్ ఫ్యాన్స్ కందుల మహేష్ వంగూరి సూర్య తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు 130 వేదికల మీద సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, అజయ్ తండ మాజీ సర్పంచ్ బానోతు శంకర్ నాయక్, మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న దాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి కె.వి.రామిరెడ్డి డిమాండ్




**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ మండలంలో సుమారు 30వేల ఎకరాలోవరిసాగుచేసి, కోతలు ప్రారంభించారని ఇంతవరకు ఒక్క కొనుగోలుకేంద్రం ప్రారంభించలేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేనందున రైతులు తక్కువ ధరకే ప్రైవేటు వ్యాపారస్తులకి అమ్ముకోవాల్సి వస్తున్నదని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నేలకోండపల్లి మండలంలో సుమారు 5వేలఎకరాలుమొక్కజొన్నసాగుచేసారని మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలు మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. అలాగే మొక్కజొన్న ఎకరానికి 25 కింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన విరుద్ధమైనదని ఆ నిబంధనని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెల చివర వరకు సాగర్ జలాలు కాలవ చివర పంట పొలాలు ఇప్పుడే పొట్ట దశకు ఉన్నాయని ఆ పంట పొలాలని రక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రచ్చ నరసింహారావు కట్టుకోల వెంకన్న ఎడ్ల తిరుపతిరావు దుగ్గి నరసింహారావు కాల్వ కోటేశ్వరరావు పెరుమాళ్ళ బలుసుప్రమీల ఈ ధర్నా లో పాల్గొన్నారు.

## ఘనంగా శివ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్ :** ప్రముఖ జర్నలిస్ట్ రవికుమార్ వాళ్ళ కుమారుడు శివ జన్మదిన సందర్భంగా శ్రీ సాయిరాం కాలనీలో ఆదివారం వారి నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివ చదువుకునే జనప్రియ స్కూల్ మిత్రులు, కాలనీ మిత్రులు అందరూ హాజరై కేక్ కటింగ్ చేసి, సాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పిల్లలందరూ ఎంతో సంతోషంగా ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భువన్, చరణ్, అభి, కార్తీక్, నాని, అజయ్, హర్ష, నిశాంత్, జస్వంత్, సందీప్, పాల్గొన్నారు.

# ప్రాణం పోతే సెటిల్మెంట్..





- ప్రాణం ఖరీదు 12 లక్షలుగా నిర్ధారించి,చేతులు దులుపుకున్న యాజమాన్యం
- మిల్లులో కార్మికుల సేఫ్టీ డ్రస్ లు ఎక్కడ
- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ
- ప్రభుత్వ నిబంధనలు ఉండవా

**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** రైస్ మిల్ లో రోజువారి కూలీ పని చేస్తూ శ్వాస అందక ఓ మహిళా మృతి చెందగా పరిహారంగా యాజమాన్యం 12 లక్షలు నిర్ధారించినట్లు సమాచారం.స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాజేశ్వరపురంలోని అరుణాచల శివ రైస్ అండ్ ఫుడ్ ఇండస్ట్రీస్ మిల్ లో కూసుమంచి మండలం జెక్కేపల్లి ఎస్సీ కాలనీ కి చెందిన పప్పుల కళ్యాణి(34)రోజువారి కూలీ చేస్తుంటారు.అయితే మిల్లులో వరి పొట్టు బాయిలర్ వద్ద పనిచేస్తుండగా జారిపడటంతో ఆమెపై వరి పొట్టు మీద పడి పోయింది. సహచర కూలీలు కాపాడే ప్రయత్నం చేయగా అప్పడికే ఆమె శ్వాస అందక అపస్మారక స్థితిలోకి వెళ్లి మృత్యువాత పడ్డారు.విషయం తెలుసుకున్న యాజమాన్యం హుటా హుటిన వెలికి తీసి ఆసుపత్రికి తరలించారు.వైద్యుల పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

గతంలో కూడా ఈ మిల్లులో వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మహిళ మృతిపై యాజమాన్యం స్పందించకపోవడంపై కుటుంబ సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎట్టకేలకు సాయంత్రం మృతురాలు బంధువులతో సంప్రదింపులు జరిపారు.జరిగిన ప్రాణ నష్టానికి 12 లక్షలుగా నిర్ధారించి ఉంచేందుకు అంగీకరించారు. యాజమాన్యం నిర్లక్ష్యపు సమాధానంతో మృతురాలు బంధువులు ఒప్పుకోక తప్పని పరిస్థితి నెలకొంది.అటు మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**పంటలపై దుమ్ము**

రైస్ మిల్లుల నుంచే వచ్చే దుమ్ము కారణంగా పరిసరాల్లోని పంట పొలాలు దెబ్బతింటున్నాయి. పత్తి,మిర్చి,మొక్కజొన్న పంటల్లో దిగుబడి తగ్గి దారుణంగా నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారుల వెంటే మిల్లులు ఉండడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దుమ్ము, పొట్టు కళ్లలో పడి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఠాపురం నుంచి రాజేశ్వరపురం వరకు రహదారిపై ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారులు హడలిపోతున్నారు.

**నిబంధనలకు తూట్లు....**

మిల్లు ఏర్పాటుకు కనీసం 5 ఎకరాల భూమితోపాటు పారా బాయిల్డ్ మిల్లు ఉండాలి. ఊక నిల్వ చేసేందుకు షెడ్డు, ప్రహరీ, మిల్లు చుట్టూ గ్రీనరీ డెవలప్ మెంట్ కోసం చెట్లను పెంచాలి. గ్రామానికి కనీసం రెండు కిలోమీటర్ల దూరంలో ఉండాల్సిన రైస్ మిల్లు ఊరికి దగ్గర,రహదారి వారగా ఉండడం అనేక అనర్థాలకు దారితీస్తోంది.ధాన్యపు పొట్టు బయటకు రాకుండా ఏర్పాట్లు చేయకుండా రేకులు అడ్డుపెట్టి నడిపిస్తున్నారు.కూసుమంచి వెళ్ళే ప్రధాన దారి పక్కనే మిల్లు ఉండడంతో వాహనదారుల కళ్లల్లో దుమ్ము ధూళి పడి ప్రమాదాలకు గురుతున్నారు. కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు కనీస తనిఖీలు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.మిల్లు నుంచి రోజువారీగా విడుదలయ్యే రసాయనాలు, వాయు కాలుష్యం వల్ల ప్రజలు శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్నారనే ఆరోపణలుఉన్నాయి.కానీ ఇక్కడ నిబంధాలు ఏవీ కనిపించవు. పైగా మిల్లు నుంచి వచ్చే వ్యర్థ జలాలను ఇష్టం వచ్చినట్టు ఎత్తిపోతల పథకం కాలువలోకి వదలడంతో కలుషితమవుతుంది.ఓ నేత అక్రమంగా నడిపిస్తున్న ఈ మిల్లుపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇంత జరుగుతున్నా మిల్లు యాజమాన్యం పట్టించుకోకుండా యధావిధిగా నడిపిస్తుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి రైస్ మిల్లును గ్రామానికి దూరంలో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**కార్మికులకు భద్రత కరువు..!**

పరిశ్రమలలో కార్మికుల,కూలీల భద్రత తీవ్ర ఆందోళనకరంగా ఉంది. సరైన రక్షణ పరికరాలు లేకపోవడం, యాజమాన్యాల నిర్లక్ష్యం, అనుభవం లేని వారితో ప్రమాదకర పనులు చేయించడం వల్ల తరచూ ప్రమాదాలు జరిగి కూలీలు,కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు.రైస్ మిల్లులో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల తరచూ మరణాలు సంభవిస్తున్నాయి.అటు బీహారు, ఒడిశా, మహారాష్ట్రకు చెందిన కార్మికులకు ఎలాంటి అనుభవం ఉండదు. కానీ, పార్ బాయిల్డ్ మిల్లులో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల కార్మికులను పనిలో పెట్టుకున్నారు.బాయిలర్ వద్ద పని చేసేవారికి ప్రెషర్ వాల్స్‌పై అనుభవం ఉండాలి. ప్రెషర్ పెరిగితే ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని నిపుణులు తెలుపుతున్నారు. అన్‌స్కిల్డ్ కార్మికులను రోజువారి వేతనం లేదా నెలకు రూ. 15 వేలలోపు జీతం ఇచ్చి పనిలో పెట్టినట్లు తెలిసింది.ఈ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలి. కానీ యాజమాన్యాలు కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని తెలిసింది. తక్కువ జీతానికి పని చేసే కార్మికులను తెచ్చి, పరిశ్రమలో కొందరి అండదండలతో పనులు చేయిస్తున్నారు.యాజమాన్యం నిర్లక్ష్యంతోనే వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

**శాసిస్తున్న యాజమాన్యం**

రైస్ మిల్లు పాలకులు, అధికారులను శాసించే స్థాయికి చేరారు.ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులుగా వ్యవహరిస్తూ పర్యావరణ నిబంధనలు తుంగలో తొక్కి కోట్లకు పడగెత్తుతున్నారు.సకాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ, మరియు పన్నుల చెల్లింపులు విషయంలో నిబంధనలు ఉల్లంఘించగా మిల్లును బ్లాక్ లిస్ట్ లో చేర్చారు.మళ్ళీ దొడ్డిదారిలో పర్మిషన్ తీసుకున్నారనే ఆరోపణ ఉంది.ఇక అధికారులు తనిఖీలకు వస్తే పైరవీలు, ఒత్తిళ్లు తీసుకొచ్చి బయటపడుతున్నారు.

## శ్రీ సాయి డెంటల్ కళాశాలలో ర్యాగింగ్



- ర్యాగింగ్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మైపాల్ డిమాండ్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి డెంటల్ కళాశాలలో డెంటల్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులను ర్యాగింగ్ కు పాల్పడుతున్న సీనియర్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మైపాల్ డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రెస్ట్ హౌస్ లో నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ... వికారాబాద్ లోని శ్రీ సాయి డెంటల్ కళాశాలలో డెంటల్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులపై ర్యాగింగ్ చేస్తూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం వికారాబాద్ జిల్లా కమిటీ తరపున డెంటల్ కళాశాల యాజమాన్యానికి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. కాలేజీ హాస్టల్‌లో, కాలేజీలో జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు అనేక రకాలుగా టార్చర్ చేస్తూ అందరి ముందు అవమానాలకు గురి చేస్తున్నారని అన్నారు. ర్యాగింగ్ పాల్పడుతున్న వ్యక్తులపై ఫిర్యాదు చేసేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఎవరికి చెప్తే ఎక్కడ మాకు ఇబ్బంది అవుతుందో అని ఆందోళన చెందుతున్నారు. సిపిఎం బృందం ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులతో సిబ్బందితో కలిసి ర్యాగింగ్ పట్ల విచారించగా అవునాంటా జరుగుతుందంట తెలవదు అన్నట్లుగా అక్కడ ఉన్న సిబ్బంది భయంతో తెలియజేస్తున్నారని తెలిపారు. వికారాబాద్ జిల్లా పోలీసులు, జిల్లా కలెక్టర్ ప్రభుత్వం తక్షణమే కళాశాల సిబ్బందితో విద్యార్థులతో అవేర్నెస్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇలాంటి ర్యాగింగ్ లు ఎక్కడ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చూడాలని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సతీష్, నాయకులు కిషన్, గోపాల్, ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాస్, జబ్బర్, అక్బర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పేటమున్సిపాలిటీ బడ్జెట్ 107.30 కోట్లు



- అభివృద్ధికి అందరూ సహకరించాలి
- మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** సూర్యాపేట మున్సిపాలిటీ నూతన పాలక మండలి ఎన్నిక అయ్యిన తదుపరి మొదటి సమావేశం 2025–26 ఆర్థిక సంవత్సరం సవరణ 2026–27 సంవత్సరం ముసాయిదా బడ్జెట్ సమావేశాన్ని పట్టణంలోని రవి మహాల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశ పెట్టిన 107.32 లక్షల బడ్జెట్ ను ఆమోదం తెలిపారు,ఈ సందర్భంగామున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ పురపాలక సంఘము సూర్యాపేట నకు 2026–27 సంవత్సరానికి ఇంటి పన్నులద్వారా 1775 లక్షలు, స్టాంపు డ్యూటీ ద్వారా 600 లక్షలు ఆదాయము నాన్ –ట్యాక్స్ ల ద్వారా అద్దెల ద్వారా 204.50 లక్షలు,పరిశుద్ధ్య విభాగం ద్వారా 111.50 లక్షలు పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా 1568.50 లక్షలు,ఇంజనీరింగ్ విభాగం ద్వారా 330.50 లక్షలు,డిపాజిట్ లు,రుణాల రూపంలో 110 కోట్లు,నాన్ ప్లాంట్ నిధులు 620 లక్షలు,ప్లాన్ నిధులు 5170 లక్షలు, ఇతర నిధులు 240 లక్షలు.మొత్తం కలిపి 10730 లక్షల అంచనా బడ్జెట్ ను రూపొందించుట జరిగింది అన్నారు,అదే విధంగా వొచ్చిన ఆదాయం లో సిబ్బంది వేతనాలకు 1420 లక్షలు, పరిశుద్ధ్య నిర్వహణకు 522 లక్షలు,విద్యుత్ ఛార్జిలకు 344 లక్షలు,రుణాలు చెల్లింపులకు 406 లక్షలు,గ్రీన్ బడ్జెట్ కు 459 లక్షలు ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ కు 445 లక్షలు, సాధారణ పరిపాలన కు 219.20 లక్షలు,పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చుకు 7.50 లక్షలు,1/3 బ్యాలెన్స్ బడ్జెట్ వేయం కు 255.77 లక్షలు ప్రజా సౌకర్యల ఖర్చు కు 65.73 లక్షలు,అభివృద్ధి పనులకు 445.80 లక్షలు, డిపాజిట్లు,రుణాలు చెల్లింపుకు 110 లక్షలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబోవు నాన్ ప్లాన్ గ్రాంట్ క్రింద అభివృద్ధి పనులకు 620 లక్షలు,ప్లాన్ గ్రాంట్ క్రింద పనులకు 2460 లక్షలు,ఇతర నిధుల క్రింద అభివృద్ధి పనులకు 2950 లక్షలు మొత్తం 10730 లక్షలు కేటాయించుట జరిగింది అన్నారు,మున్సిపాలిటీ కి వొచ్చే ప్రధాన ఆదాయం మొత్తం కూడ సిబ్బంది జీతభత్యాలు,కరెంట్ బిల్లుల చెల్లింపులు, పరిశుద్ధ్య,నీటి సరఫరా, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కు ఖర్చు అవుచున్నాయి అని అన్నారు, పట్టణభివృద్ధికి ఆదాయ సమకూర్చొకొని అభివృద్ధి చేసుకొనుటకు ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, మున్సిపాల్ పాలక మండలి సభ్యులు సహకరించాలి అన్నారు, అనంతరం మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు,ఇట్టి సమావేశంలో కౌన్సిలర్ లు తమ వార్డు సమస్యలను చైర్పర్సన్ కమీషనర్ ద్రుష్టి కి తీసుకొని వొచ్చారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ యం.డి.షఫీ ఉల్లా, మున్సిపల్ కమిషనర్ సి.ఎచ్. హన్మంత రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

